క్లుప్తంగా

'పల్లా'ను కలిసిన ప్రజాప్రతినిధులు



జనగామ: జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, పలువురు కౌన్సిలర్లు బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. పల్లాను కలిసిన వారిలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు జూకంటి లక్ష్మీశ్రీశైలం, పాక రమ, ప్రవీణ్, నీల రాంమ్మోహన్, రాకేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

దేవరుప్పుల: మహిళల సాధికారత కోసం మంత్రి దయాకర్‌రావు తోడ్పాటు అందిస్తున్నారని సర్పంచ్ ఈదునూరి రమాదేవి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తయిన మహిళలకు సెర్ప్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్‌లను బుధవారం పంపిణీ చేశారు. రైతు బంధు మండల కోఆర్డినేటర్ నర్సిహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, తోటకూరి కిష్టయ్య, గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణపతి లడ్డూ @. 71 వేలు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడి లడ్డూ రికార్డు స్థాయిలో ధర పలికింది. బుధవారం మోహనకృష్ణ ఫర్టిలైజర్ వ్యాపారి దొడ్డ రాజ్‌కుమార్ – కవిత దంపతులు రూ.71 వేలకు వేలంలో లడ్డూను దక్కించుకున్నారు.

ఆలయాల సందర్శన

పాలకుర్తి: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి, వల్మిడిలోని సీతారామ చంద్రస్వామి ఆలయాలను వర్ధన్నపేట ప్రాంత ప్రజాప్రతినిధులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యేగా అరూరి రమేష్, పాలకుర్తి ఎమ్మెల్యేగా దయాకర్‌రావు గెలుపొందాలని పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు తుల్ల కుమారస్వామి, ఐనవోలు దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కుమారస్వామి, బీఆర్‌ఎస్ నాయకుడు తుమ్మల యాకయ్య, భిక్షపతి నాయక్, కత్తి దస్తగిరి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం



జనగామ : ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన పార్శి కమల్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా జైన రమేష్, కోశాధికారిగా ఐత బుచ్చిబాబులను ఏకగ్రీవంగా ఆమోదించి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఇప్పటి నుంచి కార్యవర్గం ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన, సేవా కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో జోన్నల రాజేశ్వర రావు, పజ్జూరి గోపయ్య, పొకల లింగయ్య, మహంకాళి హరిచందర్ గుప్తా, జైన రమేష్, పజ్జురి జయహరి, అరుగుల శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, గంగిషెట్టి ప్రమోద్, పజ్జురి వేణు గోపాల్, గట్టు అమర్ పాల్గొన్నారు.

ఇంటింటా మట్టి సేకరణ

పాలకుర్తి: స్వాతంత్ర సమర యోధులు నివసించిన ఇళ్లను సందర్శించి మట్టిని సేకరించి ఢిల్లీకి పంపించడం వల్ల సమరయోధుల స్మారక భవనం నిర్మించడం జరుగుతుందని పోస్టల్ శాఖ వారు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఐలమ్మ వారసుడు చిట్యాల రాంచంద్రం, చిట్యాల సంపత్, చిట్యాల అశ్రిత, కమ్మగాని ఆంజనేయులు, దండయ్య, భిక్షపతితో కలిసి వారు పాలకుర్తిలోని చిట్యాల ఐలమ్మ నివాస ప్రాంతాన్ని సందర్శించి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండింట్ హన్మంతు, జనగామ డివిజన్ ఏసిపి శ్రీమతి మూల రమాదేవి, ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, పాలకుర్తి పోస్టు మాస్టర్ దయాకర్, భాస్కర్, శిరిష, సోమన్న పాల్గొన్నారు

అపోహలు వీడి నేత్రదానం చేయండి

పాలకుర్తి టౌన్: ప్రతి ఒక్కరు అపోహలు వీడి నేత్రదానం చేయాలని సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరులో నేత్రదానం చేసిన భాగిర్తి యాకరాజమ్మ సంస్మరణ సభలో కుటుంబ సభ్యులకు సదాశయ అభినందన పత్రం అందజేశారు. అనంతరం నేత్ర, అవయవ దానం పై అవగాహన కల్పించారు. మాచర్ల పుల్లయ్య, టి శ్రవణ్‌కుమార్, రామకృష్ణరెడ్డి, నూక రమేష్, బీష్మాచారి, రాజమౌళి వాసు పాల్గొన్నారు.

వెళ్లిరా గణపయ్యా..

తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని బుధవారం జనగామ పట్టణంతో పాటు గ్రామాల్లో ప్రజలు అంగరంగవైభవంగా నిర్వహించారు. పలు మండపాల వద్ద దీపారాధన, నైవేద్యాలు, అన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల నిర్వాహకులు వినాయకుడిని, వాహనాలను అందంగా అలంకరించి బ్యాండ్ చప్పుల్లతో ఊరేగించారు. అనంతరం చెరువులు, కుంటల్లో బొజ్జగణపయ్యకు వీడ్కోలు చెప్పి మళ్లీ వచ్చే ఏడాది తిరిగి రావయ్యా అంటూ నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



జనగామ: మంగళహారతులతో స్వాగతం



జఫర్‌గఢ్ గాంధీ సెంటర్ వినాయకుడు..



జనగామ: ఉప్పలమ్మ ఆలయం వద్ద అన్నదానం



నర్మెట: నిమజ్జనానికి గణపతి విగ్రహాన్ని తీసుకెళ్తున్న ఎల్లమ్మ బజార్ యూత్ సభ్యులు



జనగామ: స్వర్ణకళామందిర్ ఏరియా గణేశ్ ఉత్సవ సమితి మండపం వద్ద 108 రకాల నైవేద్యం



రఘునాథపల్లి: గణపతి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



జనగామ: నెల్లుట్ల చెరువు వద్ద ఏసీపీ, ఆర్డీఓ, సీఐ, పోలీసుల బందోబస్తు



జనగామ: వాసవీకాలనీ ఫేజ్-2 వద్ద మహా దీపారాధన



పాలకుర్తి: వేలంలో లడ్డూ గెలుపొందిన రాపాక అశోక్



స్టేషన్‌ఘన్‌పూర్: 108 రకాల వంటకాల నైవేద్యంతో పూజ చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



నర్మెట: లడ్డూను రూ.35,116కు దక్కించుకున్న ఇస్లావత్ రామకృష్ణ దంపతులు



తరిగొప్పుల: గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర



జనగామ: నెల్లుట్ల చెరువులో గణేశ్ నిమజ్జనం



స్టేషన్‌ఘన్‌పూర్: పుట్టలమ్మ కుంటలో గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు



చిల్పూరు: సైకిల్‌పై వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు



లింగాలఘణపురంలో..



జనగామ: బచ్చన్నపేటలో వేలంలో గెలుచుకున్న లడ్డూను అందజేస్తున్న నిర్వాహకులు



జనగామ: ఆటోలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న జనగామ వాసులు



జఫర్‌గఢ్: నిమజ్జనానికి తరలిస్తున్న మా ఇల్లు ఆశ్రమ విద్యార్థులు



జనగామ: జ్యోతినగర్‌లోని మండపం వద్ద 101 దీపాలతో అలంకరణ



జనగామ: బాలాజీనగర్ వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో పూజలు



జనగామ రూరల్: సేవాకార్యక్రమాల్లో పాల్గొన్న ఏబీవీ కళాశాల విద్యార్థులు



స్టేషన్‌ఘన్‌పూర్: అన్నదానం ప్రారంభిస్తున్న బెలిదె వెంకన్న

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న సింగపురం ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆడిన మాట తప్పని పార్టీయని, కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని నమిలిగొండలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇందిర పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మనం కలలు కన్న తెలంగాణ సాకారానికి రానున్న ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, కుందూరు అశోక్‌రెడ్డి, పులి మల్లమ్మ, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, నాగయ్య పాల్గొన్నారు.

17వ వార్డులో దారి తెరిపించండి



జనగామ: పట్టణంలోని 17వ వార్డులో రోడ్డుపై ప్రహరీగోడ తొలగించి దారి తెరిపించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రజితకు, కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ కాలనీ రహదారిపై గోడ నిర్మాణం చేసే సమయంలో నాటి పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పండుగలు జరిగిన సమయంలో కాలనీకి రావాలంటే చాలా కష్టాలు పడాల్సి వస్తుందని, అధికారులు ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని, లేని పక్షంలో మూకుమ్మడిగా కుటుంబాలతో కలిసి రోడ్డెక్కాల్సి వస్తుందని హెచ్చరించారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..



శ్రీహరి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

జఫర్‌గఢ్: ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేర్కొన్నారు. మండల కేంద్రంలో రామాలయంలో పార్టీ గ్రామ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను నియోజకవర్గ ప్రజల అశీర్వాదంతో గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా గెలవడం జరిగిందన్నారు. 10 ఏళ్లు మంత్రిగా చేసిన సమయంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానన్నారు. కాగా, టీడీపీ మండల అధ్యక్షుడు రాపర్తి యాకయ్య ఆధ్వర్యంలో శ్రీహరి సమక్షంలో అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అన్నం బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి పాటుపడాలి



దేవరుప్పుల: మాట్లాడుతున్న బీరప్ప

దేవరుప్పుల: దేశసమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతున్న మోదీ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం శక్తి ఇన్‌చార్జ్‌లు పాటుపడాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బెజాడి బీరప్ప సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ బలోపేతం కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, మడికొండ మహేష్, గణేష్, అజయ్ పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

లింగాలఘణపురం: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ పిలుపు మేరకు బూత్ సంపర్క్ అభియాన్ ప్రవాస్‌యోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు గొరిగె సంపత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బీజేపీని విమర్శించే నైతిక హక్కులేదని అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బాబురావు, నాగరాజు, సంతోష్, కార్తీక్, యాకుబ్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ కమిటీల పరిశీలన

కొడకండ్ల:మండలంలోని ఏడునూతుల, నర్సింగాపురం, రేగుల, కొడకండ్లలో పోలింగ్ బూత్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ బూత్ కమిటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి పోలింగ్ బూత్ కమిటీల పాత్ర కీలకమన్నారు. నాయకులు ఉపేందర్, కన్నయ్య, రాములు, మల్లేష్, ఆంజనేయులు, నాగయ్య, కుమార్ ఉన్నారు.

'కడియం వ్యాఖ్యలు సరికాదు'

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కళ్లు ఉండి చూడలేని కబోధిలా వ్యవహరిస్తున్నారని, బీజేపీకి క్యాడర్ లేదంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. డివిజన్ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మరోసారి బీజేపీని విమర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గట్టు కృష్ణ, శ్రీనివాస్, కృష్ణమూర్తి ఉన్నారు.

తల్లిపాలే శిశువుకు శ్రేష్టం



చిల్పూరు/నర్మెట/తరిగొప్పుల: తల్లిపాలే శిశువుకు శ్రేష్టమని ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని పల్లగుట్టలో బుధవారం పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ ఎనగందుల రూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్ వైజర్ దూలమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. అలాగే నర్మెట, తరిగొప్పులలో జరిగిన పోషణ మాసోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ జి.సునీతాదేవి, సీడీపీఓ రమాదేవి పాల్గొని మాట్లాడారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



జనగామ రూరల్: పద్మశాలీ సంఘం, పోపా ఆధ్వర్యంలో..



జఫర్‌గఢ్ కొండా లక్ష్మణ్ జయంతి వేడుకల్లో పద్మశాలీలు

జనగామ రూరల్/జఫర్‌గఢ్/బచ్చన్నపేట/పాలకుర్తిటౌన్: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. సెప్టెంబర్ 27న జాతీయ సెలవు దినంగా పాటించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పద్మశాలీ, పోపా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న బళ్ల శ్రీనివాస్ తదితరులు



పాలకుర్తిటౌన్: రాజీవ్ చౌరస్తాలో..

మంత్రిని కలిసిన నాయకులు

పాలకుర్తి: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కుల సంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. బుధవారం విస్నూరు సంఘం, ఈరవెన్ను మైనార్టీ నాయకులు దయాకర్‌రావును కలిసి మద్దతు తెలిపి ఆయన గెలుపునకు సహకరిస్తామని తెలిపారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రావు, రాఘవరావు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: ఆలింపూర్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ తల్లి ఇటీవల మృతి చెందింది. కాగా, బుధవారం ఎంపీడీఓ రఘురామకృష్ణ, ఏపీఓ కృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమె మృతి పట్ల సంతాపం ప్రకటించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది రూ. 10 వేల ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం అందజేశారు.

పరామర్శ

జనగామ రూరల్: పట్టణానికి చెందిన రచయిత్రి డాక్టర్ మాదం శెట్టి వరునిధి తల్లి మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, బుధవారం కవులు, కళాకారులు పరామర్శించి సానుభూతి ప్రకటించారు. సోమేశ్వరాచారి, సోమనర్సింహాచారి, భాస్కర్, ప్రభాకర్, సదానందం ఉన్నారు.

'ఓటమి భయంతోనే విమర్శలు'

చిల్పూరు: ఓటమి భయంతోనే బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సాదం గట్టేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాల్లో విద్యావంతుడు అయిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం అర్థరహితమని, ఇకనైనా మానుకోవాలని అన్నారు. నారాయణరెడ్డి, బుచ్చయ్య, రాజయ్య, కిష్టయ్య, సునీల్ ఉన్నారు.

టిఫిన్ బాక్స్ కిట్ల పంపిణీ

దేవరుప్పుల: మండలంలోని దేవునిగుట్టతండాలో మంత్రి దయాకర్‌రావు సహకారంతో ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్స్, వాటర్‌బాటిల్ కిట్లను బీఆర్‌ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ రామ్‌సింగ్, మండల అధికారి ప్రతినిధి సుడిగెల హన్మంతు పంపిణీ చేశారు.

నేడు రక్తదాన శిబిరం

జనగామ రూరల్: మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నేడు (గురువారం) పట్టణంలోని ఏక్ మీనార్ మక్కా మసీద్ వద్ద మోమీన్ యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు జమాల్ షరీఫ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు శిబిరం ఉంటుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. రక్తదానం వల్ల మరొకరి ప్రాణం నిలబెట్టిన వారు అవుతారని అన్నారు.

సంక్షిప్త సమాచారం

అభినందనీయం

దేవరుప్పుల: 15 సంవత్సరాలుగా కోతుల బెడదతో వ్యవసాయరంగంతోపాటు నివాసిత ప్రాంతాల్లో తీరని విఘాతం కల్గిస్తున్న కోతు నివారణకు రియల్ ఎస్టేట్ వ్యాపారీ, బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఏల సోమసుందర్ తోడ్పాటు పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు. మండల కేంద్రంతోపాటు పరిసరాల గ్రామాల్లో కోతుల సంచారంతో ఆరుతడి పంటలకు స్వస్తి పలికింది విదితమే. ఈ క్రమంలోనే మండల కేంద్రానికి చెందిన సోమసుందర్ స్పందించి నాలుగు గ్రామాల్లో కోతుల బెడద నివారించేందుకు తిరుపతి నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి బుధవారం కోతులను పట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టుకున్న కోతులను ఏటూరునాగరం అటవీ ప్రాంతాల్లో వదిలేయనున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

పత్రంజి చేనేత మహాజన సభ

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లిలో బుధవారం పత్రంజి చేనేత పారిశ్రామిక ఉత్పత్తి, విక్రయ సంఘం మహాజన సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఏడీఓ హేమలత పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు, పద్మశాలీ ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ చైర్మన్ రాపోలు రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు అంజయ్య, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని మేఘన హాస్పటల్ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జేఎస్కే సంగీత దర్శకుడు చిలుమోజు సాయి కిరణ్‌ను డాక్టర్ ప్రీతి దయాళ్ తదితరులు ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు.

రమేష్‌రాజాపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రశ్నించిన పాలకుర్తి ఫోరం నాయకుడు, కవి, రచయిత, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజాపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సేవ్ పాలకుర్తి ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు గూడూరు లెనిన్, దుంపల సంపత్, బండిపెల్లి మధు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతుళ్లు

పాలకుర్తి టౌన్: తండ్రికి కూతుళ్లు తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని గూడూరులో చోటు చేసుకుంది. గూడూరులో ఇంటి నిర్మాణం చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందిన చెరిపెల్లి బాబు మృతి చెందగా మృతుడికి కొడుకులు లేకపోవడంతో కూతుళ్లు కీర్తన, కృష్ణవేణి తండ్రికి తలకొరివి పెట్టి కన్న రుణం తీర్చుకున్నారు. కాగా, బాధిత కుటుంబానికి గూడూరు గ్రామ తాపీ మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.